



పక్కింటి శర్మగారి అబ్బాయి గోపీకి ఎనిమిదేళ్ళే ఐనా, డబ్బెట్టి పందాలు కాయడం, బచ్చాలాడడం అబ్బిందికానీ సరిగ్గా చదువబ్బలేదు. స్కూలుకని బయలుదేరడం, దారిలో ఏ చెట్టుకిందో బచ్చాలాడడం, స్కూల్లో ఏమూలో ఎవరితోనో డబ్బులతో పందాలు కాయడం... ఇలా చేసేవాడు. ఇంక వాణ్ణి నిర్లక్ష్యంచేస్తే లాభంలేదని నాకు తెలుసున్న ఒక హెడ్ మాష్టార్ దగ్గరకి వాణ్ణి తీసుకెళ్ళాం.

"మా కుర్రాడు చాలా పాడైపోతున్నాడు. వీడికి ఇప్పటినించే పందాలు కాయడం లాంటివన్నీ అలవాటయ్యాయ్. అందుకే వీణ్ణి ఒకసారి బడిలోంచి తీసేసేరు. వీణ్ని ఎలాగైనా మీరు దారిలోకి తీసుకురావాలి" అన్నారు శర్మగారు.

"వీణ్నెంతండి దారిలోకి తీసుకురావడం. మీరేం ఇదవకండి." అన్నారు హెడ్‌మాష్టార్ ధీమాతో.

రెండు రోజులయింది. ఆ రోజు హెడ్ మాష్టరుగారి క్లాసు. గోపీ క్లాస్ మొదలయ్యేముందు హె. మా. గారితో "మిమ్మల్ని ఒకసారి కాలవలో ఈత కొడ్తుంటే చూసేనండి" అన్నాడు.

పిల్లలంతా హె. మా. గారు గోపీని నడ్డిమీద ఛంపేస్తాడని అనుకున్నారు. కానీ హె. మా. గారు కోపం అణచుకుని "నన్ను ఎప్పుడూ అలా చూసుండవ్. పైగా నాకు ఈత రాదు."

గో: చూసేనండీ. మీ నడ్డిమీద కుడివైపున పెద్ద పుట్టుమచ్చకూడా వుంది. చూసుకోండి, ఐదురూపాయల పందెం.

"వీడు నాతోనే పందాలు వేస్తున్నాడు భయంలేకుండా. ఐనా వీడికి

ఒక బస్తీ కుర్రాడికి ఒక పల్లెటూరి కుర్రాడు తమపొలాలు, గొడ్డుగోద అన్నీ చూపిస్తున్నాడు.

'వాన వస్తుందో రాదో మీకు ముందే తెలిసిపోతుంది టగా?' అని బస్తీ కుర్రాడు అడిగాడు.

'అవును. ఆవుల్నిచూసి వాన వచ్చేదీ రానిదీ చెప్పవచ్చు' అన్నాడు పల్లెటూరి అబ్బాయి.

'ఎల్లా ?'

'ఆవులు తీరికగా పడుకుని మేతమేస్తుంటే వానరాదన్న మాట. అవి నుంచుని, చుట్టూ తిరుగుతూ గాబరాపడుతున్నట్టు కనిపిస్తే వాన వస్తుందన్నమాట.'

బస్తీ అబ్బాయి కొంత దూరంలో ఆవుల మందను చూపించి 'మరి వాటిలో కొన్ని పడుకుని మేత మేస్తున్నాయి. కొన్ని నిలబడి వున్నాయి. ఎందుకని ?' అని అడిగాడు.

'అంటే, వాన వస్తే రావచ్చు, రాకపోతే రాకపోవచ్చు అని అర్థమన్నమాట' అన్నాడు పల్లెటూరి కుర్రాడు.

తగిన బుద్ధిచెప్పాలి' అనిఅనుకుని— 'చూసోకరా కుంకా' అని చొక్కా విప్పి వీపు చూపించేరు హె. మా. గారు.

గోపీ ఐదు రూపాయలు ఇచ్చే సేడు దిగులుగా.

'ఇంకెప్పుడూ ఇలా బుద్ధితక్కువ పందాలు వెయ్యకు. జాగ్రత్త... తెలిసిందా... ఆఁ... మీ నాన్నగారికి ఈ ఉత్తరాన్ని ఇయ్యి' అని జరిగిన విషయాలని ఒక ఉత్తరంలో వ్రాసి గోపీ కిచ్చారు హె. మా. గారు.

మర్నాడు ఉదయం గోపీ హె.మా. గారికి—'మా నాన్నగారు ఈ ఉత్తరం మీ కియ్యమన్నారండి' అంటూ ఒక ఉత్తరాన్నిచ్చేడు.

అందులో—

'మీరు మా కుర్రాడికి నేర్పిందేమీలేదు. పైగా నిన్న వాడు మా ఇంట్లో 'ఈవేళ మా హెడ్‌మాష్టర్ గారి చొక్కాని క్లాసులో విప్పిస్తాను,' అని 20 రూపాయిలు పందెం వేసుకెళ్ళేడు. వాడు పందెం గెలిచేడని నేనుమీకు వేరే వ్రాయనక్కరలేదనుకుంటాను...'

హె. మా. గారికి స్కూల్లో బల్లలు, కుర్చీలు గుండ్రంగా తిరుగుతున్నట్లు భ్రమ కల్గింది. తరువాత ఉత్తరం ఎంత చదువుదామని ప్రయత్నించినా చదువలేకపోయారు—

□□□